




# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 23-06-2024 సంపుటి : 06 సంచిక : 277 పేజీలు : 8 వెల : రూ 3-00


# అయ్యన్న ఎంపికతో సభకు హుందాతనం

**సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రత్యేక ముద్ర**
**గౌరవసభగా ఇక మంచి నిర్ణయాలకు ఆస్కారం**
**రాజధాని, పోలవరం, నదుల అనుసంధానం జరగాలి**
**అయ్యన్న నేతృత్వంలో సభలో మంచి నిర్ణయాలు తీసుకోవాలి**
**స్పీకర్‌ను అభినందిస్తూ సిఎం చంద్రబాబు ప్రసంగం**



అమరావతి,జూన్22 : ఎపి శాసనభ సమావేశాలు రెండోరోజు శనివారం స్పీకర్ ఎన్నికతో ప్రారంభం అయ్యాయి. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడి ఎన్నికను సభ్యులు అభినందించారు. ఆయన స్పీకర్‌గా ఇక సభను హుందాగా నడిపించాలని, గౌరవసభ ముందుకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు తొలుత మాట్లాడుతూ...అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్న పాత్రుడు ఒకరని అన్నారు. స్పీకర్‌గా అయ్యన్న ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. ఏ పదవి ఇచ్చినా వన్నె తెచ్చారని పేర్కొన్నారు. 66 ఏళ్ల వయసు ఉన్నా అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే. నీతి, నిజాయతీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేశారు. గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేశారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం. మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలి. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందని బాబు అన్నారు. ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బ తీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు. నా కుటుంబం గురించి ఇష్టానుసారం మాట్లాడారు. మైకు ఇవ్వకుండా చేసి అవమానపరిచారు. సీఎంగానే అసెంబ్లీకి వస్తానని ఆరోజే గట్టిగా చెప్పా. కౌరవ సభకు రాను.. గౌరవ సభకే వస్తానని స్పష్టం చేశా. రాష్ట్రంలోని ఆడపడుచులను అవమానించారు. సోషల్‌మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టారు. ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవసభకు పంపారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలి. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి. తెలుగు గడ్డ రుణం తీర్చుకోవాలనేదే నా కోరికని అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం హోదాలో చంద్రబాబు తొలిసారి శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అని ప్రశంసల జల్లు కురిపించారు. పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనీయబోమన్నారని, కానీ పవన్ పోటీ చేసిన 21 చోట్ల గెలిచారని చంద్రబాబు అన్నారు. ఆనాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేశారు. నేడు కూటమికి 164 సీట్లు వచ్చాయి.. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. పవన్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని విమర్శించారు. పోటీ చేసిన 21 స్థానాల్లో పార్టీని గెలిపించిన వ్యక్తి పవన్. ఎక్కడ తగ్గాలో .. ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి పవన్. వైకాపా వైనాట్ 175 అని చెప్పి 11 సీట్లు తెచ్చుకున్న పరిస్థితిని చూశాం. గత ఐదేళ్లు తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. గత ఐదేళ్లుగా శాసనసభలో జరిగిన సంఘటనలు చూసి బాధపడ్డానని అన్నారు.గత సభలో అసెంబ్లీని వాకౌట్ చేసేటప్పుడు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. కౌరవ సభలో తాను ఉండబోనని, సీఎంగానే సభలో అడుగుపెడతానని చెప్పానని గుర్తుచేశారు. తన కుటుంబ సభ్యులపై వైసీపీ సభ్యులు అమర్యాదగా మాట్లాడారని చంద్రబాబు గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ఎంతోమంది మహిళలు బాధపడ్డారని, గౌరవసభగా శాసనసభను నడిపిస్తానని ప్రజలకు మాట ఇచ్చానని, రాష్ట్రంలో ఆడబిడ్డలకు వైసీపీ పాలనలో జరిగిన అవమానం ఇంకెప్పుడూ ఈ సభలో జరగకూడదని చంద్రబాబు అన్నారు. అవతలి పార్టీ సభ్యులను ఎగతాళి చేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు. వైసీపీ సభ్యులను సభలో గౌరవించాలని అన్నారు. ఈ సభలో హుందాతనంతో ముందుకు వెళ్లాలని, వెకిలితనం, వెకిలి మాటలకు ఇక స్వస్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్ట సభలు విలువ తెలిసిన వ్యక్తి అయ్యన్న పాత్రుడని, ఆయన నాయకత్వంలో సభ హుందాతనం పెరుగుతుందని ఆశిస్తున్నట్టు చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి విషయానికి వస్తే రాజధాని కట్టాలని, అలాగే పోలవరం నిర్మాణంతో పాటు నదుల అనుసంధానం, పేదల అభివృద్ధి వంటి కార్యక్రమాలు ఈ సభలోనే చేపట్టాలని చంద్రబాబు ఆకాంక్షించారు.'నేను శాసనసభలో సీనియర్ సభ్యుడిని. మొత్తం 16 సభలు జరగ్గా 9 సభల్లో ఉన్నాను. 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. నా జీవితంలో 15వ శాసనసభలో జరిగినట్లు ఎప్పుడూ జరగలేదు.

# ముగిసిన ఎపి అసెంబ్లీ సమావేశాలు

**రెండోరోజు స్పీకర్‌గా అయ్యన్న ఎంపిక**
**మంత్రి లోకేశ్‌తో కేంద్రమంత్రి రామ్మోహన్ భేటీ**
**పెండింగ్ విమానాశ్రయాలపై ఇరు నేతల చర్చ**

అమరావతి,జూన్2: రెండ్రోజులపాటు జరిగిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన 16వ శాసనసభ సమావేశాలు ముగిశాయి. తొలి రోజు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సహా ఇతర ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. రెండో రోజు స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏపీ సభాధ్యక్షులు గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఏపీ అసెంబ్లీని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. కాగా రెండో రోజు సమావేశాలకు వైసీపీ సభ్యులు దూరంగా ఉన్నారు. ఇకపోతే శనివారం రోజున కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏపీ అసెంబ్లీకి విచ్చేశారు. అసెంబ్లీ లాబీలో ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కలిశారు. టీడీపీ యువనేతలు ఇరువురు ఆత్మీయ ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కాసేపు మాట్లాడుకున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ విమానాశ్రయాలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడ్ని లోకేష్ ఆరా తీశారు. పెండింగ్ విమానాశ్రయాలను రెండేళ్ల లోపు పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు బదులిచ్చారు. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రామ్మోహన్ నాయుడ్ని లోకేష్ కోరారు.

# శ్రీవారి ప్రత్యేక దర్శనం, లడ్డూ ధరలు యధాతథం

**వాటిలో ఎలాంటి మార్పూ లేదని టిటిడి వివరణ**

**సోసల్ మీడియా ప్రచారంలో వాస్తవం లేదని వెల్లడి**

తిరుమల,జూన్22: శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం, లడ్డూ ధరలను సవరించినట్లు పలు సామాజిక మాధ్యమాల్లో జరుగుతన్న ప్రచారంలో నిజం లేదని టిటిడి తెలిపింది. ఇవి నమ్మదగినివి కాదని పేర్కొంది. దీనిపై తిరుమల తిరుపతి దేవస్థానం టీడీపీ స్పష్టత ఇచ్చింది. పలు సామాజిక మాధ్యమాలలో శ్రీవారి లడ్డు ధరలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం ధరల్లో మార్పులు చేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని టీటీడీ స్పష్టంచేసింది. శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, రూ. 50 లడ్డూ ప్రసాదం ధరల్లో ఎటువంటి మార్పు లేదని టీటీడీ స్పష్టం చేసింది. దీనిని 200కు లడ్డూ ధరను 20కి మార్చినట్లు జరుతున్న ప్రచారం అవాస్తవమని పేర్కొంది. ఈ విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని టీటీడీ శనివారంనాడు విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో కోరింది. కొన్ని వాట్సఅప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతుండటం తమ దృష్టికి వచ్చినట్లు టీటీడీ ఓ ప్రకటనలో వెల్లడించింది. వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్‌సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగినట్లు తెలిపింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నదని వివరించింది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీల ద్వారా కాకుండా, నేరుగా, రాష్ట్ర టూరిజం వెబ్‌సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం ఉందని గమనించాలని కోరింది. అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చినట్టు టీటీడీ తెలిపింది. అలాంటి ప్రచారాన్ని భక్తులు నమ్మొద్దని.. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోసం దళారులను సంప్రదించొద్దని కోరింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని టీటీడీ హెచ్చరించింది. ఈ విషయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని.. దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

# రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు



**ఈ ఐదేళ్లు..వచ్చే భిష్యత్‌కు పునాది కావాలి**
**అయ్యన్నను అభినందిస్తూ ప్రసగించిన పవన్**

అమరావతి,జూన్22: సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషం అని స్పీకర్ అయ్యన్న పాత్రుడిని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. ఇన్ని దశాబ్దాల్లో ప్రజలు మీ వాడివేడి చూశారు. ఇన్నాళ్లు ప్రజలు మీ వాగ్దాటి చూశారు. ఇవాళ్టి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర పురోభివృద్ధిని ఆపేసింది. భాష మనసులను కలపడానికే.. విడగొట్టడానికి కాదు. ఎంత జఠిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.ఇన్నాళ్లు మీ వాడి వేడితో కూడిన మాటలు విన్నాం.. ఇక మీ నుండి అలాంటి మాటలు లేకపోయినా బాధ్యతతో మార్గం చూపించే మాటలు వింటాం. 2047 నాటికి ఏపీ ఉన్నతంగా వుండాలి అంటే ఇప్పుడే దానికి పునాది వెయ్యాలి. విభేదించడం, వాదించడం చర్చకు మూల సిద్దాంతాలు. అంతేగాని, దూషణలు, కొట్లాటలు కాదు. పొట్టి శ్రీరాములు చావుకు దగ్గర అవుతూ చేసిన ఒక్కో రోజు దీక్ష ఒకటిన్నర ఏళ్లకు సమానం. మహానుభావుడు, బ్రతికినప్పుడే కాదు చనిపోయి నప్పుడు కూడా అయన గుర్తుండాలి. ఈ విలువైన ఐదేళు రాబోయే తరాలకు దిశా నిర్దేశం చేసేలా వుండాలి. పశువు, పక్షి, చెట్టు అన్నీ కూడా బావుండాలి అని కోరుకుంటూన్నాను.' అని పవన్ ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తొలిసారిగా అసెంబ్లీలో మాట్లాడారు. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఎన్నికైన వేళ పవన్ మాట్లాడారు. రిషికొండను గుండు కొట్టినట్టు ప్రత్యర్థులను విమర్శలతో గుండు కొట్టే సత్తా అయ్యన్నకు ఉంది. ఇకపై ప్రత్యర్థులను విమర్శించే అవకాశం ఆయనకు ఉండదు. కానీ అలా విమర్శలు చేసే వారిని వారించే బాధ్యత ఆయనకు ఉందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు పవన్ కల్యాణ్. ఓటమిని ధైర్యంగా స్వీకరించే దమ్ము వైసీపీకి లేదన్నారు. అందుకే సభ నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. ఇన్ని దశాబ్దాల్లో ప్రజల అయ్యన్న పాత్రుడిలో వాడీవేడి చూశారు ఇన్నాళ్లూ ఘాటైన వాగ్దాటి చూశారని అన్నారు. నేటి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారని అయ్యన్నను ఉద్దేశించి కామెంట్ చేశారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత దూషణలు చాలా ఇబ్బంది పెట్టాయని పవన్ తెలిపారు. భాష మనసులను కలపడానికి ఉండాలే తప్ప విడగొట్టడానికి కాదని అభిప్రాయపడ్డారు. భాష విద్వేషం రేపడానికి కాదని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించడానికి అని అన్నారు. ఎంత జఠిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర పురోభివృద్ధిని ఆపేసిందని అన్నారు పవన్. ఇకపై సభలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తు తరతరాలకు ఆదర్శంగా నిలవాలని అందుకే స్పీకర్ కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు.

# అక్రమంగా వైసిపి కార్యాయల నిర్మాణం

**అనుమతి లేదంటూ సిఆర్‌డిఎ కూల్చివేత**

అమరావతి,జూన్22: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో వైకాపా కార్యాలయం కోసం అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేశారు. నీటి పారుదల శాఖ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైకాపా కార్యాలయం కోసం అప్పటి జగన్ సర్కార్ కట్టబెట్టింది. ఈ అక్రమ నిర్మాణంపై వైకాపాకు సీఆర్డీఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు కూల్చివేతలు చేపట్టారు.ఇరిగేషన్ భూమిని ఆక్రమించి, అనధికారికంగా వైకాపా కడుతున్న పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని ఎంటీఎంసీ అధికారులు కూల్చివేశారు. అధికారం అండతో తాడేపల్లిలో 2 ఎకరాల ఇరిగేషన్ భూమిని పార్టీ కార్యాల యానికి జగన్ కేటాయించుకున్నారు. 2 ఎకరాల్లో భవనాలు కట్టి.. మిగిలిన 15 ఎకరాలు కొట్టేయడానికి వైకాపా నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. స్థలం స్వాధీనానికి ఇరిగేషన్ శాఖ అంగీకారం లేదు. సీఆర్డీఏ, ఎంటీఎంఈ, రెవెన్యూ శాఖలు ఈ భూమిని వైకాపాకు హ్యాండోవర్ చేయలేదు. వైకాపా కార్యాలయ నిర్మాణానికి కనీసం ఎ÷-లాన్ కోసం కూడా దరఖాస్తు చేయలేదు. నీటిపారుదల శాఖ భూమిని కబ్జా చేసి.. ఏ ఒక్క అనుమతి లేకుండా కార్యాలయ నిర్మాణం చేపట్టారు. వైకాపా కబ్జాలపై తెదేపా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ, ఎంటీఎంసీ కమిషనర్లను కోరారు. దీంతో ఎంటీఎంసీ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు.

# సంపాదకీయం

ఆదివారం 23-06-2024

## పార్టీ నిర్మాణంలో లోపమే కొంప ముంచుతుందా...

తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా తయారవుతోంది. ప్రతిపక్షానికే పరిమితమైన కొంతమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి కారణాలు, దారులు వెతుక్కుంటారు. గతంలో అధికారం అనుభవించిన పార్టీలను తిట్టి ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీల్లోకి జంప్ అయిపోతారు. వైసీపీ, బీఆర్ఎస్ విషయంలో కూడా పరిస్థితి అలాగే ఉంది. ఒకరిద్దరు సహజంగా పార్టీలు మారుతారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటి వరకు ఆరుగురు మాత్రమే పార్టీని వీడారు. మిగిలిన వారంతా కేసీఆర్ తోనే ఉన్నారు.ఇక వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. ఇంకా ఫిరాయింపులు మొదలుకాలేదు. అంటే.. పరిస్థితులు మరీ చేతులు దాటిపోయేలా లేవు. కానీ.. బీఆర్ఎస్, వైసీపీ భవిష్యత్ పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దానికి కారణం పార్టీ ఫిరాయింపులో, నేతలు కండువాలు మార్చేస్తారనో కాదు. ఆ పార్టీల అధినేతలు పార్టీ నిర్మాణం విషయంలో చేసిన పొరపాట్లు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా పార్టీ బలంగా ఉండేలా కేసీఆర్, జగన్ పార్టీలను నిర్మించలేదు. కేవలం అధికారంలో ఉన్నపుడు హంగులు మాత్రమే అద్దారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత ఆ హంగులన్ని రాలిపోతున్నాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. టీడీపీ, కాంగ్రెస్ శ్రేణులను పార్టీలో చేర్చుకుంది. 2014 కంటే ముందు కొన్ని జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కనీసం బలం లేదు. అలాంటి దగ్గర టీడీపీ నేతలతో ఆ గ్యాప్ నింపుకుంది. అంటే ఇతర పార్టీ నాయకులను తమలో కలుపుకుందే తప్పా.. సొంతగా పార్టీ క్యాడర్ ను తయారు చేసుకోలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉంది కాబట్టి.. ఆ నేతలు కూడా కేసీఆర్ తో కలిశారు. ఇప్పుడు అధికారం కోల్పోయింది కాబట్టి వాళ్లంతా పక్కచూపులు చూస్తున్నారు. ఇక ఏపీలో వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ నేతలకు వైసీపీ ఓ వేదికగా కనిపించింది. జగన్ కూడా ఇదే మంచి అవకాశంగా భావించి వచ్చినవారికి వైసీపీ కండువా కప్పేశారు. పార్టీ నిర్మాణం అయిపోయిందని అనుకున్నారే తప్పా.. ఇదే భవిష్యత్‌లో తనకు ప్రమాదంగా మారుతందని అంచనా వేయలేదు. రేపటి రోజున ఏపీలో కాంగ్రెస్ బలపడుతుందని కొంచెం నమ్మకం కలిగినా.. వైసీపీ నేతలంతా హస్తం గూటికి చేరిపోవడం ఖాయం. ఇప్పటికే అదే అభిప్రాయంలో చాలా మంది ఉన్నారు. ఇక టీడీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. వైసీపీ, బీఆర్ఎస్ కు పూర్తి భిన్నంగా ఉంటుంది. టీడీపీని చంద్రబాబు బలంగా నిర్మించారు. అందుకే.. 70శాతానికి మించి టీడీపీ ఎమ్మెల్యేల రాజకీయ ప్రస్థానం ఆ పార్టీ నుంచి మొదలవుతుంది.అంటే.. టీడీపీ స్కూల్‌ల్లోనే వాళ్లు ఓనమాలు దిద్దారు. అలాంటి వారు ఒకరిద్దరు పార్టీని వీడి వెళ్లిపోయినా.. మెజారిటీ నేతలు ఉంటారు. అందుకే.. 2004, 2009లో ఓడిపోయినా మళ్లీ 2014లో టీడీపీ గెలిచింది. 2019లో ఓడిపోయినా 2024లో మళ్లీ గెలిచింది. ఎందుకంటే సహజంగానే ప్రాంతీయ పార్టీల్లో నాయకుడే సర్వస్వంగా ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే వైఎస్ జగన్ అనే నాయకుడే ఆ పార్టీకి జెండా, ఎజెండా అన్నట్టుగా ప్రజల్లో ప్రచారం కూడా సాగుతుందిసామాన్య జనం కూడా జగన్‌ని గమనంలో ఉంచుకుని మాత్రమే ఆయన పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓట్లు వేసిన సంగతిని అంతా అంగీకరిస్తారు. వైసీపీ నాయకులు కూడా జగన్‌ను జనం ఆదరించడం వల్లనే తాము గెలిచామని పలు సందర్భాల్లో చెప్పడం గమనార్హం. "ఒక రాజకీయ పార్టీగా వ్యవహరించలేకపోతున్నాయి. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వం, పార్టీ రెండు కన్నుల్లా ఉండేవి. ఇప్పుడు పూర్తిగా ప్రభుత్వ వ్యవహారాలకే పరిమితమయ్యారు. ఇలాంటి సమయంలో పార్టీ నిర్మాణం మీద, కార్యకలాపాల మీద దృష్టి కనిపించడం లేదు. ఎన్టీఆర్ మాదిరిగానే జగన్‌కు కూడా సొంత ఛరిష్మా ద్వారా అధికారం దక్కినా ఎన్టీఆర్ తరహాలో ఓ యంత్రాంగాన్ని జగన్ సిద్ధం చేసుకోలేకపోయారని అభిప్రాయపడ్డారు. ముగ్గురు, నలుగురు మినహా పాలన, పార్టీ వ్యవహారాలను చక్కదిద్దే వారే కనిపించని స్థితి తెచ్చుకున్నారని ఆయన చెప్పుకొచ్చారు.కరోనా సహా వివిధ కారణాలతో గడిచిన మూడేళ్లుగా స్థానిక ఎన్నికలు మినహా పార్టీల రాజకీయ కార్యాచరణ పెద్దగా కనిపించలేదు. తాజాగా ఇటీవల నియోజకవర్గ ప్లీనరీలు, జిల్లా స్థాయి ప్లీనరీలతో సమావేశాలు నిర్వహించారు.ఆయా సమావేశాల్లో పలువురు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. ఎమ్మెల్యేలు సైతం కార్యకర్తల సమస్యల గురించి వాపోవాల్సి వచ్చింది.పార్టీ నిబంధనావళిలో కూడా కొన్ని మార్పులకు సిద్ధమయ్యారు.కింజరాపు ఫ్యామిలీ, విజయనగరం రాజులు లాంటి వారు, అయ్యన్న పాత్రుడు, గోరంట్ల బచ్చయ్య చౌదరి ఇలాంటి వారంతా టీడీపీలోనే రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అందుకే అంత ఈజీగా పార్టీ మారరు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ఎన్ని ప్రలోభాలు ఎదురైనా టీడీపీతోనే ఉంటారు. ఎందుకంటే వారి పుట్టుక అక్కడే మొదలైంది. పార్టీ నిర్మాణం బలంగా ఉంటే.. నేతలు అంటిపెట్టుకొని ఉంటారు. కానీ, బీఆర్ఎస్, వైసీపీ మాత్రం ఇతర పార్టీల నుంచి నాయకులను ఇంపోర్టు చేసుకుంది. అధికారం కోసం వచ్చిన నేతలు.. అధికారం పోతే వెళ్లిపోతారు.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

**ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే వారిని మోసం చేసే ఏజెంట్ల పై జిల్లా పోలీస్ ప్రత్యేక నజర్**

**ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు**

**-ఈ సంవత్సరం జిల్లాలో నకిలి గల్ఫ్ ఏజంట్ల పై 34 కేసులలో 58 మందిపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల,జూన్ 22, (న్యూస్ పల్స్)జిలాల్లో నకిలి గల్ఫ్ ఏజెంట్ల మోసలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపధ్యంలో గతంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగిందని,నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతూ ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని,గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ మేరకు శనివారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా నుంచి ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడతాం అని , జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా నుండి ఉపాధి కోసం వెళ్ళే వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, నకిలీ వీసాలు ఇచ్చి ,పాస్ పోర్ట్ లు దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్ల పై జిలాల్లో గత సంవత్సరం 34 కేసులలో 38 మందిని అరెస్ట్ చేసి 9 మందిని జైలుకి తరలించడం జరిగిందని, ఈ సంవత్సరం 34 కేసులలో 58 మందిని అరెస్ట్ చేసి ఇద్దరిని జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.ఉపాధి కోసం గల్ఫ్ వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

## బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ మరో 14 రోజులు పొడిగింపు

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్ పై దాడి కేసులో విచారణ కొనసాగుతున్నది. నిందితుడు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ ని కోర్టు మరో 14 రోజులు పొడిగించింది. జూలై 6వ తేదీ వరకు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తున్నట్లు న్యాయస్థానం పేర్కొంది. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టు ఈ కేసును విచారిస్తున్నది.బిభవ్‌కుమార్ గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ శనివారానికి ముగియడంతో పోలీసులు ఆయనను ఇవాళ మరోసారి తీస్ హజారీ కోర్టులో హాజరుపర్చారు. ఇంకా విచారించాల్సి ఉన్నందున బిభవ్‌ను మరో రెండు వారాలు తమ కస్టడీకి ఇవ్వాలని కోరారు. దాంతో కోర్టు రెండు వారాలపాటు బిభవ్ జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. బిభవ్ తనపై దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణల నేపథ్యంలో బిభవ్‌కుమార్‌ను మే నెల 18న పోలీసులు అరెస్ట్ చేశారు.అప్పటి నుంచి నిందితుడిని కొన్ని రోజులపాటు పోలీస్ కస్టడీకి అప్పగించిన తీస్ హజారీ కోర్టు.. ఆ తర్వాత జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దర్యాప్తు అధికారుల విజ్ఞప్తి మేరకు



ఈ జ్యుడీషియల్ కస్టడీని పలు దఫాలుగా పెంచుతూ వస్తున్నది. తాజాగా మరోసారి పొడిగించింది. బెయిల్‌పై బయటికి వచ్చిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకని గత నెలలో స్వాతి మాలివాల్ ఆయన నివాసానికి వెళ్లింది. అయితే అప్పాయింట్‌మెంట్ లేదన్న కారణంతో అధికారులు ఆమెకు అనుమతి నిరాకరించారు.దాంతో స్వాతిమాలివాల్ అధికారులతో వాగ్వాదానికి దిగింది. దీనికి సంబంధించి దృశ్యాలు మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఆ సందర్భంగా కేజ్రీవాల్ పర్సనల్ సెక్రెటరీ బిభవ్‌కుమార్ తనపై దాడికి పాల్పడ్డాడని స్వాతి మాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మాలివాల్ ఆరోపణలు అబద్ధమంటూ.. అందుకు రుజువుగా సీసీ ఫుటేజ్‌ను విడుదల చేసింది. అయితే తనపై దాడి జరిగిన దగ్గర సీసీ కెమెరా లేదని, ఆప్ విడుదల చేసిన ఫుటేజ్ దాడికి ముందుదని స్వాతిమాలివాల్ పేర్కొంది. ఈ క్రమంలో పోలీసులు బిభవ్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

## శనిగరం గ్రామంలో 60,000 వేల లీటర్ల వాటర్ ట్యాంకు

### భూమి పూజ చేసిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్

కోహెడ,సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో 60,000 వేల లీటర్ల వాటర్ ట్యాంకు మిషన్ భగీరథ 30 లక్షల రూపాయలతో అదనపు ట్యాంక్ నిర్మాణం భూమి పూజ చేసిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్,కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కీర్తి సురేష్ మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి కొలువ లేకుండా 60,000వేల లీటర్ల ట్యాంక్ ను మిషన్ భగీరథ ద్వారా 30 లక్షల రూపాయలతో అదనపు ట్యాంకుకు భూమి పూజ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామంలోని సబ్ సెంటర్ ను విజిట్ చేశారు వారు సబ్ సెంటర్ వారితో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన బాలింతలకు మంచి పోషకాహారం అందించాలని పోషకాహారంద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి ఇద్దరు బలంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు కర్ర శ్రీహరి మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ గాదె శ్రీధర్ మిషిన్ భగీరథ డీ ఈ రుహిన, ఏ ఈ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి చంద్రం కర్ర భిక్షపతి, ప్రతాపరెడ్డి, అనిల్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అటల్ సేతు రోడ్డుపై పగుళ్లు.. కాంగ్రెస్ ఆరోపణలను ఖండించిన బీజేపీ

ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైలో మూడు నెలల కిందట ప్రారంభించిన అటల్ సేతు సముద్ర వంతెన నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. నాణ్యత లోపించడంతో రహదారిపై పగుళ్లు ఏర్పడ్డాయని ఆ పార్టీ విమర్శించింది. మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే శుక్రవారం అటల్ సేతు వంతెనను సందర్శించారు. రోడ్డుపై ఏర్పడిన పగుళ్లను ఆయన పరిశీలించారు. అర కిలోమీటరు దూరం వరకు అడుగు లోతు మేర రోడ్డు పగుళ్లిచ్చిందని విమర్శించారు. రూ.18,000 కోట్ల వ్యయంతో చేపట్టిన ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ (ఎంటీహెచ్ఎల్)గా పిలిచే అటల్ సేతు సముద్ర వంతెన నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు.కాగా, దక్షిణ ముంబై, నవీ ముంబైని కలిపే ఈ ప్రాజెక్ట్ నోడల్ ఏజెన్సీ అయిన ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్డీఏ) ఈ ఆరోపణలను ఖండించింది. అటల్ సేతు బ్రిడ్జిపై పగుళ్లు ఏర్పడలేదని తెలిపింది. నవీ ముంబైలోని ఉల్వే



నుంచి వచ్చే అప్రోచ్ రోడ్డుపైనే పగుళ్లు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎదురుదాడికి దిగింది. అటల్ సేతును కించపరడం ఆపాలని కాంగ్రెస్‌కు సూచించింది.

## నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభం




వస్తు, సేవల పన్ను కు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఇవాళ ప్రారంభమైంది. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి జీఎస్టీ కౌన్సిల్ ఇవాళ సమావేశమైంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు సహా పలు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, అధికారులు హాజరయ్యారు.కాగా, గతేడాది అక్టోబర్ 7న చివరిసారిగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ఆ సమావేశంలో క్యాసినో, గుర్రపు పందేలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ తర్వాత జరగాల్సిన కౌన్సిల్ మీటింగ్‌ను.. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో ఇటీవలే కొత్త ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. కేంద్ర ఆర్థిక మంత్రిగా మరోసారి నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. దీంతో తదుపరి కౌన్సిల్ మీటింగ్‌ను ఇవాళ నిర్వహించారు.

## బొగ్గు గనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం

### ఎంపి రఘునందన్ రావు

హైదరాబాద్,జూన్ 22, మనుషులను మనుషులుగా చూడని ముఖ్యమంత్రులను వద్దని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు నిరూపించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. అందుకే ఉభయ రాష్ట్రాల ప్రజలు వారికి వ్యతిరేకంగా తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు అంశాలపై స్పందించారు. ఇందిరాగాంధీ వచ్చి పోటీ చేసిన తర్వాత మెదక్ అభివృద్ధి జరిగిందనడం ఉత్తమాట అని ఎంపీ వెల్లడించారు. అంతకు ముందే మెదక్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మెదక్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని రఘుందన్ రావు హామీ ఇచ్చారు. త్వరలో ఆర్ఆర్ఆర్ కూడా రాబోతుందని, పరిశ్రమలు నగరానికి దూరంగా తరలించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐఆర్ను గతంలో మన్మోహన్ సింగ్ ప్రతిపాదించారని, ఐటీఐఆర్ కింద ఇచ్చిన ప్రతిపాదనలను కేంద్రం పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రం ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే గతంలో కాంగ్రెస్ ప్రతిపాదనలు ఎంత మేర పూర్తిచేశామో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నీట్ అవకతవకలపై విపక్షాలవి దుష్ప్రచారాలని, కావాలనే ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని రఘునందన్రావు ధ్వజమెత్తారు. పేపర్ లీక్ అంశం వాస్తవ దూరమైన విషయమని, ప్రతిపక్షాలు కేంద్రంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశం కోర్టులో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనంటూ వ్యాఖ్యానించారు. పెండింగ్లో ఉన్న మల్లన్నసాగర్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, గతంలో మెదక్ కలెక్టర్ దృష్టికి సమస్యలు తెచ్చినా పరిష్కరించలేదని ఆరోపించారు. బీజేపీ నేతల పోరాటంతో రైతులకు రూ.13 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు పరిహారం వచ్చేలా చేసినట్లు తెలిపారు. కలెక్టర్ గా పనిచేసి ఆ తరవాత ప్రజాప్రతినిధిగా మారిన వెంకట్ రాంరెడ్డి ఒక గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకుని ధరణి స్లాట్స్ బ్లాక్ చేసి అనేక ఎకరాల భూమిని తన అధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. ములుగు మండలం క్షీరసాగర్ లో 80 ఎకరాల భూమిని ఈవిధంగానే చేశారని, ఇక్కడి నుంచే భూసేకరణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బీజేపీ అమలు చేస్తూ వస్తున్నట్లు తెలిపారు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కలా, అధికారం కోల్పోయి తరువాత మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందని ఎంపీ రఘునందన్ తెలిపారు. కొల్ మైనింగ్ సంబంధిచి పార్లమెంట్ లో చేసిన చట్టానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలానికి సంబంధించి కేంద్రం వాటా 49 శాతం అని, తెలంగాణ ప్రభుత్వ వాటాయే ఎక్కువని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్ నేతలతో భహిరంగ చర్చకు సిద్దమని రఘునందన్ రావు వెల్లడించారు.

## క్లినికల్ అవేర్ నెస్ వాక్

హైదరాబాద్,ఆరోగ్యకరమైన జీవితం అందరికీ అవసరం. హెల్తీగా ఉంటేనే ఏదైనా చేయగలం. అలాంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఫార్మాకోపియల్ అసోసియేషన్ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఫార్మా స్ట్రైడ్ పేరిట క్లినికల్ అవేర్ నెస్ వాక్ నిర్వహించింది. జూలై 5 నుంచి 7 వరకు హైదరాబాద్ లో జరిగే 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ (ఐ.పి.సి)లో భాగంగా ఈ ఈవెంట్ చేపట్టారు. " రోల్ ఆఫ్ ఇండియన్ ఫార్మా ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ " అనేది ఈ సారి ఐ.పి.సి థీమ్ గా నిర్ణయించారు. బంజారాహిల్స్ లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఫార్మసీ క్యాంపస్ లో నిర్వహించిన ఫార్మా స్ట్రైడ్ ఈవెంట్ కు డాక్టర్ బి. పార్థసారథి రెడ్డి (ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, హెటిరో గ్రూప్ చైర్మన్, గౌరవ రాజ్యసభ సభ్యులు) ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి క్లినికల్ అవేర్ నెస్ వాక్ ను ప్రారంభించారు.

## ఎకో టూరిజం పాలసీ పైమంత్రి సురేఖ సమీక్ష

హైదరాబాద్,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ లోని అటవీ మంత్రిత్వ శాఖ కాన్ఫరెన్స్ హాల్ లో ఎకో టూరిజం పాలసీ పై సమావేశం ప్రారంభమైంది. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, ఎకో టూరిజం కన్సల్టెటివ్ కమిటి మెంబర్ రాహుల్ బొజ్జా, పిసిసిఎఫ్ డోబ్రియాల్, పిసిసిఎఫ్(వైల్డ్ లైఫ్) పర్గెయిన్, పిసిసిఎఫ్(కంపా) సువర్ణ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ రావు, డిఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ రహస్యాలపై అనుమానాలు

విశాఖపట్టణం, జూన్ 22, )విశాఖ పర్యాటక కేంద్రం. రుషికొండ అందాలు చూసేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే ముందు వరకు రుషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేవి. పాత గదులు 34, కొత్త గదులు 24 కలిపి మొత్తం 58 గదులు ఉండేవి. పర్యాటకులు ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకుని అక్కడ బస చేసేవారు. రెస్టారెంట్, సమావేశ మందిరాలు ఉండేవి. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు వచ్చినట్టే.. రుషికొండకు కూడా పర్యాటకులు స్వేచ్ఛగా వచ్చి వెళ్లిపోయే వారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన కొన్నాళ్ల తర్వాత పరిస్థితులు మారిపోయాయి.మూడు రాజధానుల అంశం, విశాఖ పరిపాలనా రాజధాని అన్న విషయం తెరపైకి వచ్చిన కొన్ని రోజులకే రుషికొండ నిషిద్ధ ప్రాంతంగా మారిపోయింది. పర్యాటకులే కాదు.. స్థానికులు కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ముందుగా 20 అడుగుల ప్రహరీ గోడ పైకి లేచింది. తర్వాత ఆ పరిసర ప్రాంతాల్లోకి ఎవరినీ వెళ్లనివ్వలేదు. అక్కడ ఏదో జరుగుతోందని తెలుసు కానీ.. ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదు. రుషికొండ రహస్యం నిగ్గు తేల్చేందుకు అప్పటి ప్రతిపక్షనేతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పవన్‌కల్యాణ్‌ను విశాఖ దాటి వెళ్లనివ్వలేదు. లోకేశ్, కమ్యూనిస్టు నేతలు ఇలా ఎవరూ రుషికొండ దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారునేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా కొండను తొలచి నిర్మాణాలు చేపడుతున్నారని? దీనివల్ల మొత్తం రుషికొండకే ప్రమాదం ఏర్పడుతుందని ప్రతిపక్షాలు, పర్యావరణ వేత్తల తరఫున న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. పర్యాటక భవనం పేరుతో దరఖాస్తులు చేసుకుని మరేవో నిర్మాణాలు చేపట్టారన్న మూకుమ్మడి ఆరోపణలు వినిపించాయి. గండికోట రహస్యం తరహాలో? ఇలా నాలుగేళ్లపాటు రుషికొండ రహస్యం సాగింది. ఇంకొన్నేళ్లు ఆ రహస్యం అలాగే ఉండేదేమో కానీ?ఇంతలో ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారిపోయింది.భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు? మరికొందరిని తీసుకుని రుషికొండ రాజప్రాసాదంలో అడుగుపెట్టడంతో అసలు కథ బయటికొచ్చింది. నాలుగేళ్లపాటు సాధారణ జనం మొదలుకుని,



రాజకీయ నేతల దాకా ఎవరినీ రుషికొండ వైపు కన్నెత్తి చూడనీకుండా అప్పటి ప్రభుత్వం ఎందుకు అడ్డుకుందో.. రుషికొండకు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ రహస్యంగా ఉంచడానికి కారణమేంటో?రుషికొండను తొలచి ఏం చేశారో అందరికీ తెలిసిపోయింది.కొండ చుట్టూ ఏడు సూపర్ స్ట్రక్చర్స్, సీ వ్యూ క్యాప్చర్.. ఆ భవనాల లోపల విదేశాల నుంచి తెప్పించిన ఇంటీరియర్ ఫర్నీచర్, యూరప్ నుంచి తెప్పించిన గ్రానైట్, ప్రత్యేక డిజైన్ మార్బుల్, బయోమెట్రిక్‌తో పనిచేసే వార్డ్‌రోబ్స్, 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో బాత్‌రూమ్‌లు, ఎటువైపు నుంచి చూసినా సముద్రం కనిపించేలా డిజైన్, గోడలపై పాలరాయి తాపడాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, విదేశాల నుంచి తెప్పించిన మంచం, పరుపు, కుర్చీలు, బల్లలు, భవనాల బయట విదేశాల నుంచి తీసుకొచ్చిన వేల మొక్కలతో ఏర్పాటు చేసిన గార్డెన్, ఆ గార్డెన్‌లో 20 కోట్ల ఖర్చుతో చేసిన విద్యుత్ అలంకరణలు, రెండున్నర లక్షలతో ఏర్పాటైన్ ఒక్కో విద్యుత్ దీపం?. ఇలా రుషికొండపై ఉన్న నిర్మాణాల ధగధగలు గురించి ఎంత చెప్పినా తక్కువే.ఈ ఏడు బ్లాకుల్లో ఓ భవనంలోని బాత్ టబ్, స్పా, బంగారం రంగులో ఉన్న కమోడ్ గురించి అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. జగన్ తన కోసం, తన కుటుంబం కోసం నిర్మించుకున్నారని టీడీపీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్న ఓ భవనంలో ఇవి ఉన్నాయి. బాత్ టబ్ ఖరీదు 26 లక్షలని, బంగారం రంగులో ఉన్న కమోడ్ ధర 15 లక్షలని ప్రభుత్వం అంటోంది.హరిత రిసార్ట్స్ ఆధ్వర్యంలో నడిచే రూమ్‌లను అధునాతనంగా తీర్చిదిద్దడంతో పాటు కొండపై కొత్త భవనాలు నిర్మించారు. కొత్త నిర్మాణాల్లో నిబంధనలు పాటించలేదని టీడీపీ ఆరోపిస్తోంది. పాత భవనాల ఆధునికీకరణ, కొత్త భవనాల నిర్మాణానికి 500 కోట్లు ఖర్చు పెట్టారని ప్రచారం జరుగుతోంది. మొత్తం 9.88 ఎకరాల్లో విజయనగర, కళింగ, వేంగి, గజపతి బ్లాకులుగా భవనాల నిర్మాణం జరిగింది. విజయనగర బ్లాకునే మూడుగా విభజించారు. వాటికి చోళ, పల్లవి, తూర్పు కనుమలుగా పేర్లు పెట్టారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఈ ఆధునికీకరణ కార్యక్రమాలు సాగాయి. రిసార్టులను ఆధునికీకరించే పనులు మొదలుపెట్టిన దగ్గర నుంచి అసలక్కడ ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదు.గంటా శ్రీనివాసరావు ఆ భవనాల వీడియోలు విడుదల చేసేవరకు.. ఆంధ్రప్రదేశ్‌లో అంత విలాస భవనాలు ఉన్న విషయమే బయటకు రాలేదు. 400మందితో సమావేశం జరుపుకోగల మీటింగ్ రూం, 100 మందితో సమావేశాలకు సరిపోయే నాలుగు రూమ్స్ ఉన్నాయి. ఏడు బ్లాకులుగా ఉన్న మూడు భవనాలు అత్యాధునిక హంగులతో ఉన్నాయి. ఖరీదైన ఫర్నీచర్, షాండ్లియర్లు, బంగార రంగు షవర్లు, కుళాయిలు, టీవీలు, అధునాతన డిజైన్లలో ఫ్యాన్లు, బిగ్‌స్క్రీన్‌లు, ఖరీదైన కుర్చీలు, విలాసవంతమైన పడకగదులు ే.రుషికొండ ప్యాలెస్‌లో వాడిన ఇటాలియన్ మార్బుల్, టైల్స్ చూస్తే దిమ్మ తిరుగుతుందని, ఈ ఇటాలియన్ మార్బుల్ కోసం ఒక్కో అడుగుకు పెట్టిన ఖర్చుతో మధ్యతరగతి ప్రజలు చిన్న సైజు అపార్ట్‌మెంట్ కొనేయొచ్చని టీడీపీ ఆరోపిస్తోంది. ఆ ఆరోపణల సంగతి పక్కన పెడితే విభజన బాధిత రాష్ట్రంగా, రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిన ఆంధ్రప్రదే శ్.. రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి పెద్దల కోసం, పర్యాటకుల కోసం ఈ స్థాయిలో ఖర్చు పెట్టి భవనాలు నిర్మించే స్థితిలో ఉండడమే అసలైన విచిత్రం.

## బిసి సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.సవిత

విజయవాడ,జూన్ 22, విజయవాడలోని విద్యుత్ కాలనీలోని ప్రభుత్వ వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రిఎస్.సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం, హాస్టల్లోని మౌలిక సదుపా యాల ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు.హాస్టల్ పరిసరాలను భోజనశా ల,వంట గదులను మంత్రి పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భోజనశాల, వంటగదులనుఆధునీకరించా ల్సిన అవసరంఉందని మంత్రి తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రిభోజనంచేశారు.ఆహార పదార్థాల నాణ్యతపైని అరా తీశారు. విద్యార్థులు నిద్రించే రూము లు వారు ఉపయోగించే మరుగు దోడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో వార్డెన్ ను మంత్రి సవిత మందలించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణంపై విద్యార్థులను నేరుగా అడిగి తెల్సుకున్నారు

# వడివడిగా విమానశ్రయ పనులు

విజయనగరం,జూన్ 22, భోగాపురం విమానాశ్రయ పనులు వేగం పుంజుకున్నాయి. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏపి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశం. త్వరితగతిన ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలను రన్ వే పై దూసుకుపోయేలా చర్యలు చేపట్టాలని ఇటు నూతన రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అందుకోసం నిరంతరం పర్యవేక్షిస్తుంది ఎపిఎడిసిఎల్. ఉత్తరాంధ్ర నడిబొడ్డున ఉన్న భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఆంధ్రప్రదేశ్ కే తలమానికం. ఇటు విశాఖకు, అటు శ్రీకాకుళం జిల్లాకు మధ్యలో ఉన్న భోగాపురంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగితే ప్రయాణికుల సౌకర్యంతో పాటు కార్గో కూడా అభివృద్ధి చెందుతుంది.రాష్ట్ర విభజనలో భాగంగా ఏపికి కేటాయించిన కీలక ప్రాజెక్ట్‌లో ముఖ్యమైన ప్రాజెక్ట్ భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్.. అలా కేటాయించిన ప్రాజెక్ట్ మూడు జిల్లాలకు అందుబాటులో ఉండేలా చేయాలని అనేక రకాల అధ్యయనం చేసింది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం. అన్నివిధాలా పరిశీలించిన తరువాత విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు సమీపంలో విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించాలని నిర్ణయించింది. 2016లో స్థలం గుర్తించి, ఎయిర్ పోర్ట్ కు నోటిఫికేషన్ ఇచ్చింది ప్రభుత్వం. ఆ తరువాత అనేక అడ్డంకులతో భూసేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులను ప్రఖ్యాతి గాంచిన జి ఎమ్ ఆర్ సంస్థకి అప్పగించింది అప్పటి చంద్రబాబు ప్రభుత్వం.భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇవ్వడంతో సుమారు 4,750 కోట్ల వ్యయంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణంను ప్రారంభించేందుకు సిద్ధమైంది జిఎం ఆర్ సంస్థ. 2023 ఫిబ్రవరి 3న శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించింది జి ఎమ్ ఆర్ సంస్థ. కేవలం మూడేళ్లలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభిస్తామని ఎయిర్ పోర్ట్ నిర్మాణ సంస్థ ప్రారంభించింది. అలా పనులు ప్రారంభం అయిన నత్తనడకన సాగుతుండటంతో పాటు ఎయిర్ పోర్ట్ కు అనుసంధాన సీడ్ యాక్సిస్ రోడ్ల తో పాటు చాలా పనులు ఇంకా ప్రారంభమే కాలేదు.పనులు ఎప్పటికి పూర్తవుతాయో అన్న సందేహం అందరిలో నెలకొంది. అయితే ప్రస్తుతం అదే ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం ఎంపి అయిన రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన మంత్రి కావడంతో కొత్త ఆశలు చిగురించాయి. ఎయిర్ పోర్ట్ పనులు పరుగులు తీయిస్తా, నిర్ణీత సమయంలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులను పూర్తిచేస్తామని చెప్పడంతో ఉత్తరాంధ్ర వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే మరో రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో సేవలు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయం కావటంతో ఇక్కడి నుంచి ఇతర దేశాలకు సైతం రాకపోకలు జరగనున్నాయి.. అంతే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావడంతో పాటు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చి వెనుకబడిన ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు అభివృద్ధి పథం వైపు దూసుకుపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం...

విజయవాడ, జూన్ 22, ( )ప్రవీణ్ ప్రకాష్.. జగన్ అస్మదీయ అధికారి. అత్యంత వీర విధేయుడు. జగన్ ముందు వంగి వంగి నమస్కారాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సీనియారిటీ, సిన్సియారిటీ అధికారిగా పేరు తెచ్చుకున్న ఈయన.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మాత్రం ఎన్నెన్నో విమర్శలను మూటగట్టుకున్నారు. ముఖ్యంగా విద్యాశాఖలో అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఇబ్బంది పెట్టారన్న అపవాదులు మూటగట్టుకున్నారు. ప్రభుత్వ పెద్దలతో అంటగాకినట్లు ఈయనపై ఆరోపణలు ఉన్నాయి. అందుకే చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈయనపై వేటు పడింది. సాధారణ పరిపాలన శాఖకు ప్రభుత్వం సరెండర్ చేసింది. అయితే ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారు ప్రవీణ్ ప్రకాష్. పాఠశాల విద్యాశాఖలో తాను ఎవరిని



అవమానించలేదని.. ఎవరికైనా అలా అనిపిస్తే వారికి చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని పశ్చాత్తాపం ప్రకటించారు ఆయన.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ ప్రవీణ్ ప్రకాష్ కు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చారు. కీలకమైన పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. అయితే విద్యాసంస్కరణలో భాగంగా విద్యా శాఖలో ఎన్నెన్నో మార్పులు జరిగాయి. అయితే పూటకో జీవో, ఉత్తర్వులతో విద్యాశాఖ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి నెల ఒక జిల్లాను సందర్శించి హడలెత్తించారు ప్రవీణ్ ప్రకాష్. అధికారులపై బదిలీ వేటు వేయడం, చర్యలు తీసుకోవడం, ఉపాధ్యాయులను తప్పు పట్టడం, ఆకస్మిక తనిఖీలు.. ఇలా ఒకటేమిటి చాలా విద్యలు ప్రదర్శించారు ప్రవీణ్ ప్రకాష్. కనీసం విద్యాశాఖ అధికారుల వెర్షన్ కూడా వినేవారు కాదు. అప్పటికప్పుడు కఠిన చర్యలకు ఉపక్రమించేవారు. అయితే ఇదంతా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యాశాఖలో అధికారులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ వ్యతిరేక వర్గాలుగా ముద్రపడ్డారు. వారిపై ప్రవీణ్ ప్రకాష్ ద్వారా ప్రభుత్వం కక్ష సాధించిందన్న ఆరోపణలు ఉన్నాయి.టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నలుగురు కీలక అధికారులపై వేటు పడింది. అందులో ప్రవీణ్ ప్రకాష్ ఒకరు. గత ఐదేళ్లుగా ప్రవీణ్ ప్రకాష్ తీరుతో ఇబ్బంది పడిన బాధితులు ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా బయటపడుతున్నారు. తమకు జరిగిన అన్యాయాలను ఏకరువు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రవీణ్ ప్రకాష్ ఒక ప్రత్యేక వీడియో విడుదల చేశారు.' గత ఏడాదిన్నరలో ఎన్నో నేర్చుకున్నాను. విద్యాశాఖ పురోగతి కోసమే కృషి చేశాను. నేను తనిఖీలతో ఉపాధ్యాయులు, సిబ్బందిని అవమానించాను అంటూ సామాజిక మాధ్యమాల్లో ఎన్నో వచ్చాయి. అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే అలా మాట్లాడాను. ఎవర్ని అవమానించేందుకు అలా చేయలేదు. ఎవరైనా అలా భావిస్తే చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. దయచేసి వాటిని మనసులో ఉంచుకోకండి. మరో మనిషిని అవమానించే గుణం నాకు లేదు' అని వీడియోలో స్పష్టం చేశారు.అయితే వైసీపీ సర్కార్లో కీలక అధికారులు చేసిన పుణ్యమా అని ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారడం వెనుక ప్రవీణ్ ప్రకాష్ చర్యలు ఉన్నాయి. ఆయన తీరుతో విసిగి వేశారి పోయిన వారు ప్రభుత్వ వ్యతిరేకులుగా మారిపోయారు.

# రోజుకు 2.14 లక్షల మందికి అన్నదానం




తిరుమల, జూన్ 22 ,తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో శ్రీ జె శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం కార్యకలాపాలను బుధవారం ఈవో రివ్యూ చేశారు. టీటీడీలోని ప్రతి విభాగం పని తీరుపై తెలుసుకోవడంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జేఈవోలు గౌతమి, శ్రీ వీరబ్రహ్మంలతో కలిసి అన్నప్రసాద విభాగాన్ని సంబంధిత అధికారులతో కలసి ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు.తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్(ఎంటీవీఏసీ), విక్యూసీలోని అక్షయ కిచెన్, పీఏసీ 2తో పాటు, ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథి గృహం సహా తిరుమలలో అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి, తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలని అన్నప్రసాదం, ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.తిరుమల, తిరుపతిలతో కలిపి రోజుకు సగటున 1.92 లక్షల మంది అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. వీరిలో తిరుమలలో అన్నం తినేవారి సంఖ్య దాదాపు 1.75లక్షలు కాగా, తిరుపతిలో 17వేలు మందిగా ఉంది. వారాంతాల్లో తిరుమలలో 1.95 లక్షలు, తిరుపతిలో 19 వేలతో కలిపి సుమారు 2.14 లక్షల మందికి అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. కాగా ఒక రోజున అన్నప్రసాదం కోసం అవుతున్న ఖర్చు దాదాపు రూ.38 లక్షలుగా ఉంది.కాగా భక్తులకు అందజేస్తున్న మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే స్థలంలో ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని అధికారులకు ఈఓ సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.రుపతిలో అన్న ప్రసాదం నాణ్యత పై గతంలో చాలా రకాల విమర్శలు ఉన్నాయి. ఇది ఎప్పటికప్పుడు వెలుగు చూసాయి కూడా. ముఖ్యంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రంలో నాణ్యత పై భక్తులే నిలదీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్న ప్రసాదం నాణ్యత పై ఎప్పటికప్పుడు టీటీడీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. టిటిడి డైలీ ఈవో, సోషల్ మీడియా వేదికగా కొందరు ఇదే విషయమై తరచూ ప్రస్తావించేవారు. కళ్లకు అద్దుకుని శ్రీవారే అందించినది గా భావించే అన్న ప్రసాదం అధ్వానంగా మారడంతో టీటీడీ చరిత్ర మసకబారింది. అయితే ఈ విషయంలో వైసీపీ నేతలు పెద్దగా పట్టించుకోకపోవడంతో భక్తులు కూడాఆగ్రహంవ్యక్తం చేశారు.ఈతరుణంలో అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు ముందుగా తిరుపతి నుంచి ప్రక్షాళన ప్రారంభించారు. సంవత్సరాలుగా టీటీడీ ఇంచార్జ్ ఈవోగా పాతుకుపోయిన ధర్మారెడ్డిని తప్పించారు. సిన్సియర్ అధికారిగా గుర్తింపు పొందిన శ్యామల రావును నియమించారు. ఆయన బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి అన్నప్రసాద నాణ్యత పై దృష్టి పెట్టారు. దీంతో భక్తులకు నాణ్యతతో కూడిన అన్న ప్రసాదం అందుతోంది. టిడిపి ప్రభుత్వాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నప్రసాద నాణ్యతను పెద్దపీట వేసేవి. 1985లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుపతిలో అన్నప్రసాదశాలలు ఏర్పాటు చేశారు. అవి క్రమేపి విస్తరిస్తూ వచ్చాయి. భక్తుల కడుపు నింపేందుకు ప్రయత్నించేవి.మొత్తానికైతే టిడిపి అధికారంలోకి వచ్చింది. తిరుమలలో భక్తులకు నాణ్యమైన అన్న ప్రసాదం అందుతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.తిరుమల, తిరుపతిలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచడం, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా దశాబ్దాల నాటి యంత్రాల అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా అమలు చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.



# అమరావతిపై మాస్టర్ ప్లాన్ రెడీ

విజయవాడ, జూన్ 22, . )ఒక రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో రాజధాని అనేది కీలకం. కానీ దురదృష్టవశాత్తు గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రానికి రాజధాని అన్నది లేకుండా పోయింది. రాజకీయ స్వార్థానికి మొగ్గ దశలో ఉన్న అమరావతి సమిధగా మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి అమరావతిని చిదిమేసింది. రాజధాని నిర్మాణాలను పాడుబెట్టింది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. ఐదేళ్ల చెర వీడిన అమరావతి రాబోయే ఐదేళ్లలో ప్రజా రాజధానిగా అందుబాటులోకి వస్తుందని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కీలకమైన నిర్మాణాలను పునః ప్రారంభించాల్సి ఉంటుందిఐకానిక్ టవర్స్ : అమరావతిలో ఐకానిక్ టవర్స్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. ఇప్పటికే చాలా వాటి నిర్మాణం పూర్తయింది. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నివాసం ఉండేలా వీటిని తీర్చిదిద్దారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా విడిచిపెట్టారు. వాటిని వినియోగంలోకి తేవాల్సిన తక్షణ అవసరం ఇప్పుడు ఏర్పడింది. కీలక నిర్మాణాలు: టిడిపి ప్రభుత్వ హయాంలో విభాగాధిపతులు, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు గత ఐదేళ్లుగా నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పట్టిష్టతను సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు ప్రారంభించాలి. ఈ ఐదేళ్లలో వీటిని పూర్తయ్యేలా చూడాలి. పెండింగ్ భూ సేకరణ: రాజధాని నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ అంశం పెండింగ్లో ఉంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు, వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించాలి. ఆ భూములను సిఆర్డిఏ కు తిరిగి దక్కలు పడేలా చూడాలి. ఏపీ సి ఆర్ డి ఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు న్యాయపరమైన చర్యలను ప్రారంభించాలి రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు : రైతుల రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలి. వాటిని అన్ని వస్తువులతో అభివృద్ధి చేయాలి. దీనివల్ల రాజధానిలో నివాసయోగ్యత స్థాయి పెరుగుతుంది. పెండింగ్ ప్లాట్లు, కేటాయించిన ప్లాట్ లలో ఇంకా చేయించాల్సిన రిజిస్ట్రేషన్ లను నిర్దిష్ట కాల పరిమితిలోగా పూర్తి చేయాలి. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం : అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం అత్యంత కీలకం. దానికి అనుసంధానంగా రహదారుల నిర్మాణం పూర్తి చేయాలి. శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం, విభాగాధిపతుల భవనాలు, హ్యాపీ నెస్ట్ తదితర ప్రాజెక్టులను పునరుద్ధరించాలి. రాజధానిని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు జాతీయ, రాష్ట్ర రహదారులతో అనుసంధానించాలి. ఎన్ఐడి, ఎస్ఆర్ఎం, విట్ తదితర ప్రతిష్టాత్మక సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. దళితులు అధికంగా నివసించే అమరావతిలో అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలి రాజధానిలో సాగునీరు, వద్ద 45 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి.

## బంగారుపేటలో నాటు సారా స్థావరాల పై విస్తృతంగా దాడులు?. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్



విబారే న్యూస్ జూన్ 22 కర్నూల్ ప్రతినిధి ? కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో భారీగా పట్టుబడిన నాటుసారా....జిల్లాలో ఎక్కడైనా నాటు సారా, మద్యం అక్రమ రవాణా జరుగుతుంటే ప్రజలు డయల్ 100 గాని, స్ధానిక పోలీసులకు సమాచారం తెలియజేయాలి. శనివారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ కె. విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , సెబ్ పోలీసులు కలిసి కర్నూలు బంగారు పేటలో నాటు స్ధావరాల పై దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 2 వేల 400 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు. 150 లీటర్ల నాటు సారా , 100 కేజీల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కర్నూలు డిఎస్పీ గారితో పాటు కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా , కర్నూలు ఒకటవ పట్టణ సిఐ పవన్ కుమార్, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య, కర్నూలు సెబ్ సిఐ నరసనాయుడు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. విశ్వేశ్వర రెడ్డి, టు టౌన్ ఎస్సై శ్రీధర్ బాబు , సెబ్ ఎస్సై రెహానా బేగం, మున్సిపల్ శానిటరీ సూపర్ వైజర్ నాగరాజు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మృతుజావళి, మునిస్వామి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లమల అటవీ ప్రాంతంలో ట్రైనీ ఐఏఎస్ ల బృందం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 22-2023 బ్యాచ్ కు చెందిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం బైర్లూటి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పర్యటించింది. శనివారం ఏపీ దర్శన్ ప్రోగ్రామ్ కింద నాగార్జునసాగర్ శ్రీశైలం - పులుల అభయారణ్యంపై ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసేందుకు ట్రైనీ ఐఏఎస్ ల బృంద అధికారులైన సిహెచ్ కళ్యాణి, హిమవంశీ, ఎస్.జగన్నాథ్, వినూత్న, భావన, శుభం నోకల్ తదితరులు బైర్లూటి నల్లమల్ల అడవుల్లో పర్యటించి ప్రాజెక్టు రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ట్రైనీ ఐఏఎస్ ల బృందాన్ని కలిసి జిల్లా అడ్మినిస్ట్రేషన్, నైసర్గిక స్వరూపము, అటవీ విస్తీర్ణం తదితర అంశాలపై వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రనాథరెడ్డి చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానం, అటవీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రైనీ ఐఏఎస్ ల బృందానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు గుర్తుగా నంది విగ్రహ జ్ఞాపికలను అందచేశారు. అనంతరం చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనులతో ట్రైనీ ఐఏఎస్ ల బృంద అధికారులు ముచ్చటించి ప్రాజెక్ట్ రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు.

## సచివాలయాలలో పోటోల గోల



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 22- పట్టణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు టిడిపి. జనసేన నాయకులు ముఖ్యమంత్రి. ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ప్రతి సచివాలయంకు పంపిణీ చేస్తున్నారు. అలాగే శనివారం29వవార్డు సచివాలయం లోఫోటోలుపంపిణీ చేస్తున్న సమయంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా అడ్డుపడి నట్లు తెలుస్తోంది. అక్కడ టిడిపి నాయకులకు ఛైర్ పర్సన్ మాబున్నిసా కు మాటల యుద్ధం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ ను నానా మాటలు చైర్మన్ మాట్లాడారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఛైర్మన్ ప్రవర్తించిన తీరు మాట్లాడిన మాటలు ఏ మాత్రం బాగా లేదని గవర్నమెంట్ రూల్స్ ధిక్కరించకూడదని ఆమెకు తెలియదా అని ప్రశ్నించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించండి

**ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోండి**
**జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 22-జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శనివారం ఆయన చాంబర్లో నంద్యాల జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, ఆరు జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సీట్లన్నీ భర్తీ అయి మిగిలి ఉన్న విద్యార్థులను ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశానికి సంబంధిత వివరాలను గిరిజన సంక్షేమ అధికారికి సోమవారం లోగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్టీ హాస్టళ్లలో 75 శాతం సీట్లు భర్తీ అయ్యాయని డిటిడబ్ల్యూఓ కలెక్టర్ కు నివేదించగా గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో సీట్లు దొరకని విద్యార్థులకు జిల్లాలో ఉన్న 13 ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 34 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో సీట్లు భర్తీ అయిన విద్యార్థులు ప్రవేశాలు, కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారుల నుండి ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీట్ల భర్తీ, హాస్టల్లోని మౌలిక సదుపాయాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నార్మ్స్ ప్రకారం సీట్ల భర్తీ, వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 46 కేజీబివి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంటర్మీడియట్ సీట్లు మినహా అన్నీ భర్తీ అయినట్లు విద్యాశాఖ జిసిడిఓ కలెక్టర్ కు నివేదించారు. సంక్షేమ హాస్టల్లో ఉత్తీర్ణతాశాతంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్ లు విశేష కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లకు పర్యవేక్షణ నిమిత్తం స్పెషల్ అధికారులు, తాసీల్దార్లను పంపిస్తానని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెరుగైన రీతిలో హాస్టళ్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యత, భోజనశాల, వంట గదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ, జిసిడిఓ నాగసువర్చల తదితరులు పాల్గొన్నారు.

## పకృతి, పాలకుల సహకారం ఉంటేనే వ్యవసాయం రంగం, రైతుల అభివృద్ధి జరుగుతుంది



రుద్రవరం.జూన్22 :ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామంలో రైతులు ఏరువాక సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ జోడు ఎద్దులను, వ్యవసాయ పనిముట్లు అయిన నాగలి, గొర్రు, గుంటగలను పసుపు కుంకుమలతో పూజించి ప్రజలందరికీ తిండి గింజలను పండించే నేలతల్లిని పూజించి, కొబ్బరికాయలు కొట్టి సకాలంలో మంచి వర్షాలు కురవాలని, మంచి పంటలు పండాలని, గిట్టుబాటు ధరలు ఉండి వ్యవసాయం, రైతులు అభివృద్ధి చెందాలని కోరుకుంటూ పూజలు నిర్వహించి తమ సేద్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు మరియు గ్రామ రైతులు మచ్చ కంటి గోపాల్, బత్తులూరి రామ్ పుల్లయ్య, తలారి నాగేష్, పి కృష్ణారెడ్డి, ఆర్ నాగయ్య., దయ్యాలహరి, చంద్రసేన,, మల్లెపువ్వ సంజీవ తో పాటు రైతులు,గ్రామ రైతు సంఘం నాయకులు, మహిళా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి మన పెద్దలు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు వేసే ముందు ఏరువాక పౌర్ణమి రోజున రైతులందరూ తమ జోడు ఎద్దులను, పనిముట్లను పూజించుకొని వ్యవసాయం ప్రారంభించిన సాంప్రదాయం ఉండేది. కాలానుగుణంగా వ్యవసాయ రంగంలో వచ్చినటువంటి మార్పుల వల్ల అధునాతన యంత్రాలు రావటం వల్ల ఎద్దుల సేద్యము క్రమంగా మరుగున పడిపోతున్నది.. పకృతి సహకరించి పంటలు పండిన సకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు తగిన సహకారం అందించకపోవడం వల్ల రోజురోజుకు రైతాంగం అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునేటువంటి పరిస్థితి ఏర్పడుచున్నది. అందువల్ల రాష్ట్రంలో దేశంలో కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలు వ్యవసాయ రంగం రైతుల అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని రైతులకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ఏపీ సీడ్స్ ,నేషనల్ సీడ్స్ ద్వారా అందించా లని, ప్రైవేట్ వ్యాపారస్తుల బారిన పడకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, జిల్లాలోని ప్రధాన సాగునీటి వనరులైన తెలుగు గంగ, కె సి కెనాల్ పంట కాలువలను మరమ్మతులు చేసి కాలువ చివరి భూములకు నీళ్ళు అందేలా చేయాలని, మరమ్మత్తులకు నోచుకోని మైనర్ ఇరిగేషన్ చెరువులను తయారు చేయాలని, ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా మద్దతు ధరల చట్టం పార్లమెంటులో చేయాలని, గ్రామాల్లో పండించుకున్న పంటలను ఆరబెట్టుకోవడం కోసం ప్రత్యేకమైన స్థలాలను కల్లాలను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోని పంట పొలాలకు వెళ్ళేటటువంటి ప్రధాన రహదారులను ఏర్పాటు చేయాలని , తద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధికి మరియు రైతుల అభివృద్ధికి పాలకులు సహకరించినప్పుడే రైతులు అభివృద్ధి చెందుతారని, తమసమస్యల పరిష్కారం కోసం రైతులందరూ రాజకీయాలు, కుల మతాలకతీతంగా సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 24వ తేదీ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 22-ఈ నెల 24వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం'' ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి ఈ నెల 24వ తేదీ ఉదయం 9-30గంటలకుజిల్లాధికారులందరూహాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కర్నూలు నగరంలో అనుమతి లేని ప్రైవేటు క్లినిక్స్, ల్యాబ్స్ సీజ్ చేయాలి...

**ప్రజా పరిరక్షణ సమితి డిమాండ్.**

కర్నూలు నగరంలో అనుమతీ లేని ప్రవేటు క్లినిక్స్, ల్యాబ్స్ ను సీజ్ చేయాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం అన్నారు. కర్నూలు నగరంలో అనుమతి లేని పుట్టగోడుల్ల ప్రవేటు క్లినిక్స్, ల్యాబ్స్ ఏర్పాటు చేసి, దళారి వ్యవస్థ ద్వారా ప్రజలను దోపిడి చేస్తున్నారు అని అన్నారు. వెంటనే కర్నూలు నగరంలో అనుమతి లేని ప్రవేటు క్లినిక్స్,ల్యాబ్స్ సీజ్ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం అన్నారు. కర్నూలు జిల్లాలో టఎష్ణనీ గారు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పరిరక్షణ సమితి నాయకులు, డేవిడ్, శ్రీ పద్మా నంద యోగీ గారు శ్రీరాములు, తెలుగుబెస్త రవి కిరణ్ కుమార్ రెడ్డి, పురుషోత్తం తది తరులు పాల్గోన్నారు.

# డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

**వేడి చేసి చల్లార్చిన నీరే త్రాగాలి**
**ఆర్డబ్ల్యూఎస్ శాఖ తరచూ నీటి పరీక్షలు నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



కర్నూలు, జూన్, 22 : డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అందులో ముఖ్యంగా త్రాగే నీరు వేడి చేసుకొని చల్లారిన తరువాత త్రాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో డయేరియా నివారణలో (స్టాప్ డయేరియా క్యాంపెయిన్) భాగంగా వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు డయేరియాకు సంబంధించిన ఎటువంటి కేసులు నమోదు కానప్పటికీ మే మొదటి వారం నుంచి వర్షాలు పడుతున్నందున, వర్షాల వల్ల డయేరియా, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకుగాను డయేరియాతో పాటు డెంగ్యూ, మలేరియా సోకిన వ్యక్తులకు అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియా వ్యాప్తి చెందినప్పుడు మాత్రమే వైద్య సిబ్బంది వైద్య సహాయం చేసే అవకాశం ఉంటుందని, అలా కాకుండా డయేరియాను ప్రబలకుండా ఉండేదుకు ముందుగా మున్సిపల్, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ ముఖ్యంగా ఆర్డబ్ల్యూఎస్ వారు వాటర్ సోర్సెస్ పై దృష్టి సారించడంతో పాటు ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షలకు పంపుతూ ఉండాలన్నారు. డయేరియాపై పూర్తి స్థాయి అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ [illegible] కల్పించాలన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్స్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. త్రాగు నీరు నమూనాలను పరీక్ష శాతం పెంచడంతో పాటు నీటిని క్లోరినేషన్ డ్రైవ్ ను కూడా ఈ వారంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. సామాజిక సంఘటనలైన జాతరలు, ఉత్సవాలు, పెళ్ళిళ్లలో కూడా శుభ్రమైన త్రాగు నీరు, భోజనం తీసుకునేలా ఫుడ్ ఇన్స్పెక్టర్లు, పంచాయతీ సెక్రటరీలు తనిఖీ చేసేలా ఆదేశాలు జారీ చెయ్యాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో కూడా డయేరియా నివారణకు గాను సంబంధిత శాఖల సిబ్బందిని నియమించి జిల్లా స్థాయిలో స్టీరింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి వివరించి సదరు ఆదేశాలు/నిర్ణయాలను కూడా మండల స్థాయి సమావేశాల్లో వివరించాలన్నారు. హోటల్స్, దాభాల్లో కూడా శుభ్రమైన త్రాగు నీరు, భోజనం అందించేలా యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. డయేరియా వ్యాప్తి చెందకుండా పూర్తి స్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. అదే విధంగా డెంగ్యూ వ్యాధిని నివారణకు కూడా చర్యలు తీసుకోవడంతో పాటు సదరు దోమలు శుద్ధమైన నీరులోనే ఉంటాయని వాటి నివారణకుగాను మంచి నీటిపై ఎప్పుడు మూతలు ఉంచడంతో పాటు ఇంటి పరిసరాల్లో నీరు ఎక్కడ సంబంధిత సిబ్బందితో శుభ్రం చేయించి పరిశుభ్రంపై ప్రజలకు ఆదేశించారు. అంతకు ముందు సంబంధిత వైద్య సిబ్బంది డయేరి యా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190